# క్రై కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 120 ప్రకాశం, శుక్రవారం 30- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రై కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## మట్టిలో మాణిక్యం వేములపాటి వెంకట సురేష్



**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా...** గిద్దలూరు పట్టణంలోని నల్లబండ బజారు ప్రాంతంలో నివాసం ఉంటున్న వేములపాటి వెంకట్ సురేష్ గ్రూప్ 2 లో డిప్యూటీ తహసీల్దార్ గా అర్హత సాధించారు.

తల్లిదండ్రుల కష్టం, దీవెనలు,

నిర్విరామ కృషితో, తన స్వశక్తితో సాధించిన ఘనవిజయం. అని తెలిపారు. కృషిఉంటేమనుషులుఋషులవుతారు మహా పురుషులవుతారు అని చరిత్ర చెప్పినట్లుగా మధ్యతరగతి కుటుంబంలో తల్లితండ్రుల రెక్కల కష్టంతో, ఉపాధ్యాయులసూచనలతో, గ్రూప్ 2లో డిప్యూటీ తహసిల్దార్ గావిజయం సాధించి తన తల్లిదండ్రులకృషిని,ఉపాధ్యాయుల సలహాలు సూచనల గొప్ప గుర్తింపు తెచ్చినవని తెలిపారు.....

## మట్టిలో మాణిక్యం రేష్మ.

**గ్రూప్ 2లో మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ 3గా ఎన్నిక**

**తల్లిదండ్రుల కష్టం, దీవెనలు,**

**ఉపాధ్యాయుల నిర్విరామ కృషితో, తన స్వశక్తితో సాధించిన ఘనవిజయం.**

**ఉపాధ్యాయుల, బంధుమిత్రుల అభినందనలు అందుకున్న రేష్మ**



**క్రైమ్ కౌంటర్ న్యూస్... మార్కాపురం జిల్లా....** పామూరు, కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు అని చరిత్ర చెప్పినట్లుగా మధ్యతరగతి కుటుంబంలో తల్లితండ్రుల రెక్కల కష్టంతో, ఉపాధ్యాయుల సూచనలతో, ఒక్కొక్క మెట్టు ఎదుగుతూ చిన్న ప్రభుత్వ ఉద్యోగంతో మొదలైన తన ప్రస్థానం గ్రూప్ 2లో మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ 3గా విజయం సాధించి తన తల్లిదండ్రుల కృషిని, ఉపాధ్యాయుల సలహాలు సూచనలకు గొప్ప గుర్తింపు తెచ్చిన పామూరు పట్టణంలోని అబ్దుల్ కలాం వీధి లో నివాసముంటున్న షేక్ రేష్మ. వివరాల్లో కెళితే మధ్యతరగతి కుటుంబం తల్లి బిబి జాన్, తండ్రి ఫయాజ్ లకు ఇద్దరు సంతానం. ఒకమ్మాయి ఒక అబ్బాయి కాగా మొదటి సంతానం షేక్ రేష్మ ఆది నుంచి విద్యలో చురుకుగా సాగుతూ బీటెక్ పూర్తి చేయడం (2015-19) జరిగింది. 2019-23 వరకు ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా లక్ష్మీ నరసాపురంలో విధులు నిర్వహించారు. 2023 -25 వరకు పెద్దారవీడు లో జూనియర్ అసిస్టెంట్ , కంప్యూటర్ ఆపరేటర్ గా పెద్దారవీడు తహసిల్దార్ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ గ్రూప్ 2కు ప్రిపేర్ అయి పరీక్షలు రాయడం జరిగింది. బుధవారం విడుదలైన గ్రూప్ 2 ఫలితాలలో మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ 3గా విజయం సాధించి తన కష్టానికి తగిన ఫలితం రేష్మ సాధించడం జరిగింది. ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయులు, బంధుమిత్రులు ఆమెకు అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో మరి ఎంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రేష్మ మాట్లాడుతూ తన తల్లిదండ్రుల రెక్కల కష్టం, తన గురువుల కృషితో ఈ విజయం సాధించినట్లు ఈ విజయాన్ని వారికి అంకితమిస్తున్నట్లు ఆమె తెలిపారు.....

## వాహనాలు తనిఖీ! ఎస్ఐ మరిది నాయుడు



**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**వాహనదారులు వాహనాలకు సంబంధించిన ఆయా ధృవీకరణ పత్రాలను కలిగి ఉండాలని ఎస్ఐ మరిది నాయుడు అన్నారు. శామీర రపాలెం టోల్ గేట్ వద్ద వాహనాలను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలను పాటించకపోతే కఠిన చర్యలనుతీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్, కార్లు డ్రైవర్లు సీట్ బెల్ట్ ను ధరించాలని చెప్పారు.

## ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్అంత్యక్రియలకు హాజర్



**ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి** ఒంగోలు క్రైశీకౌంటర్ ప్రతినిధి,బారామతిలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్అంత్యక్రియలకు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు.

## మాజీ మంత్రిను కలిసిన వైసిపి నాయకులు




**క్రైం కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రికాకాని గోవర్ధన్ రెడ్డిను వైసీపీ నాయకులు గౌడపేరు ఆనందరావు, ఉచ్చులూరి రవీంద్ర,ముప్పవరపు కిషోర్ మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు.ఒక వ్యక్తిగత పనిమీద నెల్లూరు పట్టణమునకు వెళ్లిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు వారిని కలవడం సంతోషదాయకమని అన్నారు.

## చెవి రెడ్డి భాస్కర్ రెడ్డికి బెయిల్ మంజూరు పై హర్షం,...

### వైసీపీ మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్,



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ....మార్కాపురం జిల్లా....** మార్కాపురం.. అక్రమ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ అరెస్టు అయిన వైసిపి కీలక నాయకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జైలు నుండి విడుదలపై వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ బుధవారం నాడు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ వైసీపీ నాయకులను మరియు కార్య కర్త లను కూటమి నేతలు ఇబ్బందులకు గురి చేయడం సబబు కాదని సూచించారు. ఇటువంటి సంస్కృతిని విడనాడాలని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ అభిలాషించారు.ఏ తప్పు చేయని,పార్టీలో కీలకంగా ఉన్న చెవిరెడ్డి లాంటి వారిని ఇటువంటి కేసులు బనాయించడం వల్ల వారికి ప్రజా మద్దతు పెరగడమే తప్ప తగ్గదని సూచించారు.....



## ఆటో బోల్తా పలువురుకు గాయాలు

**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** కందుకూరు హైవే 167 బి పై ఆనందపురం అడ్డరోడ్డు వద్ద ఆటో బోల్తా కొట్టింది. ప్రయాణికులు ఒంగోలు నుంచి మాచవరం గ్రామానికి ఎదురుగా వస్తున్న బైక్ ను తప్పించబోయి అదుపుతప్పి ఆనందపురం అడ్డ రోడ్డు వద్ద బోల్తా పడింది. గాయపడిన వారిని కందుకూరు ఏరియా హాస్పిటల్ కుతరలించారు.

## మాజీ సీఎం జగన్ ను కలిసిన రైతు విభాగంఅధ్యక్షులు

### నల్లమోతు చంద్రమౌళి




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**తాడేపల్లి లోని వైయస్ఆర్సిపికార్యాలయంలో కందుకూరు నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు నల్లమోతు చంద్రమౌళి మాజీ ముఖ్యమంత్రి జగన్ ను గురువారం కలిశారు,వైఎస్ జగన్ నియోజకవర్గ రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట యూకే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోర్ కమిటీ సభ్యుడు ఎన్ఆర్ఐ వంశీ కృష్ణ ఉన్నారు.

## మాజీ పి.డి.సి.సి బ్యాంక్ చైర్మన్ మేదరమెట్ల శంకర్ రెడ్డి మృతి

**ఉలవపాడు క్రైం కౌంటర్ ప్రతినిధి,**మండలం లోని బద్దిపూడి గ్రామానికి చెందిన మాజీ పి డి సి సి బ్యాంక్ చైర్మన్ మేదరమెట్ల శంకర రెడ్డి 82 అనారోగ్య కారణంగా గురువారం సాయంత్రం ఒంగోలు మృతి చెందారు.






**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,** ఉమ్మడి జిల్లాలోని కందుకూరు, మార్కాపురం సబ్ డివిజన్ పోలీసు అధికారుల సమీక్ష సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూపెండింగ్ కేసులలో దర్యాప్తును వేగవంతం చేసి, కేసుల దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలనీ చెప్పారు.

ప్రాపర్టీ నేరాలను కట్టడి చేస్తూ రికవరీ శాతం పెంచే విధంగా చర్యలను తీసుకోవాలనీ పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు మరింత ప్రత్యేక చర్యలను అమలు చేయాలనీ ఆయన వివరించారు.మహిళల భద్రతకు ప్రాధాన్యత నిచ్చి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించండిఅని చెప్పారు.

మాదక ద్రవ్యాల

అనర్థాలపై,సైబర్ నేరాలపై విద్యార్థులు, ప్రజలలో విరివిగా అవగాహన చేయాలని సూచించారు.ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల చట్టప్రకారం తగిన చర్యలను తీసుకోవాలనీ ఆదేశించారు.

ఎన్ఫోర్స్మెంట్‌ను పెంచి చట్టవ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయాలనీ స్పష్టం చేశారు.ఉమ్మడి ప్రకాశం , మార్కాపురం జిల్లాలోని మార్కాపురం, కందుకూరు సబ్‌డివిజన్‌లకు చెందిన డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు హాజరయ్యారు. ముఖ్యంగా గ్రేవ్/నాన్‌గ్రేవ్ కేసులు, హత్య కేసులు, ప్రాపర్టీ కేసులు, పోక్సో కేసులు, పెండింగ్‌లో ఉన్న నాన్‌బెయిలబుల్ వారెంట్లు, రోడ్డు ప్రమాదాలు, దేవాలయాల వద్ద భద్రతా ఏర్పాట్లు, ఆయా సబ్‌డివిజన్‌లలోని సీసీ కెమెరాల పనితీరు, ఎన్ఫోర్స్మెంట్ ఇతర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సమావేశంలో గ్రేవ్ కేసుల విచారణను వేగవంతం చేసి, శాస్త్రీయ పద్ధతుల్లో ఆధారాలు సేకరించి ముద్దాయిలను అరెస్ట్ చేయాలని, ఆర్ఎఫ్ఎస్ఎల్/ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు త్వరగా తెప్పించి నిర్ణీత సమయంలో కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని సూచించారు. మహిళలపై జరిగే నేరాలు, పోక్సో కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసి నిర్ణిత గడువులో ఛార్జ్ షీట్ వేయాలని, భాదితులకు న్యాయం అందేవిధంగా చూడాలన్నారు.ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకుని ప్రాపర్టీ రికవరీ శాతాన్ని పెంచాలని, దొంగతనాలు, దోపిడీల నియంత్రణకు విజిబుల్ పోలీసింగ్, నైట్ బీట్స్ బలోపేతం చేసి క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. నాన్‌బెయిలబుల్ వారెంట్లు ఎలాంటి పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, సంబంధించిన రికార్డ్స్ లను సక్రమంగానిర్వహించాలన్నారు.ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవాలయాలు/ప్రార్థనా మందిరాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలను తీసుకోవాలని, అవి సక్రమంగా పనిచేసే విధంగా నిరంతరం పర్యవేక్షించాలనిసూచించారు.

జిల్లాలో పాతముద్దాయిలపై నిఘా పెట్టాలని, ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ పెంచి అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని, నిరంతర వాహన తనిఖీలు చేపట్టాలని, గతంలో కంటే రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించేందుకు ఇంకా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ఇతర ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకుని బ్లాక్ స్పాట్స్‌ను పరిశీలించి తగిన చర్యలను తీసుకోవాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రోడ్డు భద్రతా నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల అనర్థాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, బాల్య వివాహాలు, గుడ్ టచ్--బ్యాడ్ టచ్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు.కెమెరాలు/డ్రోన్ ల యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియచేసి ఏర్పాటు చేసే విధంగా చూడాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పాటిస్తూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మెలిగి వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగాఉండాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో గుర్తించి ప్రజల సహకారంతో వాటిని శుభ్రం చేయాలనిఆదేశించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే అలాంటి వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మార్కాపురం డిఎస్పీ యు.నాగరాజు, కందుకూరు డిఎస్పీ సిహెచ్. వి. బాలసుబ్రమణ్యం, ఎస్బి డిఎస్పీ చిరంజీవి, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, సబ్ డివిజన్ సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ లు మంజూరు

## జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు



**నెల్లూరు, కంచర్ల మల్లికార్జునరావు క్రైంకౌంటర్ ప్రతినిధి,** ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 2026, 2027 సంవత్సరాలకు సంబంధించి అర్హత ఉన్న 482 మంది జర్నలిస్టులకు మొదటి విడతలో అక్రిడిటేషన్ లు మంజూరు చేశామని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు.

స్థానిక కలెక్టరేట్ లోని శంకరన్ హాలులో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ మొదటి సమావేశం గురువారం జరిగింది.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏ ఒక్క అక్రిడిటేషన్ దరఖాస్తు ను కూడా రిజెక్ట్ చేయలేదని, నిబంధనల మేరకు అర్హులందరికీ అక్రిడిటేషన్ మంజూరు చేశామని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా జిల్లాలో అర్హత ఉన్న వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలకు చెందిన 482 మంది జర్నలిస్టులకు మరియు అఫీషియల్ మీడియాకు చెందినటువంటి 12 మందికి మొదటి విడతలో అక్రిడిటేషన్ లు మంజూరు చేశామన్నారు.

అక్రిడిటేషన్ మంజూరు కానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత తెలిపే డాక్యుమెంట్లను సంబంధిత వెబ్ సైట్ లో అప్లోడ్ చేసి ఆ కాపీలను సమాచార పౌర సంబంధాల శాఖ, నెల్లూరు జిల్లా కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుందని, అటువంటి వారిని తదుపరి సమావేశంలో అర్హత ఉన్న వారికి అక్రిడిటేషన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటి కన్వీనర్, డిఐపీఆర్వో పి.వేణుగోపాల్ రెడ్డి, సభ్యులు వెంకటసుబ్బయ్య, భువనేశ్వర్, మల్లికార్జున, శ్రీనివాసులు, కోటేశ్వరరావు, రవి, నాగరాజు, రాజారావు, అమర్ నారాయణ, రమేష్ బాబు, శ్రీధర్ రెడ్డి ,మాల్యాద్రి , కార్మిక శాఖ సహాయ కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రజా రవాణా అధికారి షమీమ్, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి పుట్టినిల్లు మీ వైసీపీ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, అవినీతిపై దమ్ముంటే తనతో ముఖాముఖి చర్చకు రావాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావువైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ కు సవాల్ విసిరారు. నెలకో రెండు నెలలకో ఒకసారి వచ్చి, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేసి వెళుతుంటే, ఇక ఎంత మాత్రం సహించేది లేదని ఫైర్ అయ్యారు. మరోసారి అనవసరంగా మాట్లాడితే ఆయన అవినీతి పురాణాన్ని బయటకు తీస్తానని బుర్రాను తీవ్రంగా హెచ్చరించారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశముగురువారం జరిగింది.

లింగసముద్రం జడ్పిటిసి పెద్ద కబ్జాదారు

ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ లింగసముద్రం మండలం పెదపవనిలో జరిగిన గ్రావెల్ విషయాన్ని భూతద్దంలో చూపిస్తూ, బుర్రా మధుసూదన్ తనపై అసత్యాలు మాట్లాడారని అన్నారు. 863/1 సర్వే నెంబరులో రేవతి నే మహిళ దగ్గర హనుమంతరావు భూమిని కొనుగోలు చేశాడని చెప్పారు. అయితే లింగసముద్రం వైసిపి జడ్పిటిసి చెన్ను నళిని పద్మ ఆ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించడమే కాక, 70 సంవత్సరాల వయసున్న హనుమంతరావుపై దాడి చేసి ఎస్సీ ఎస్టీ కేసు పెట్టించారని గుర్తుచేశారు. 2023లో 8 ఎకరాల భూమిని ఫ్రీ హోల్డ్ చేయించి, కోట్ల విలువైన భూమిని కొట్టేసేందుకు జడ్పిటిసి ప్లాన్ చేశారని చెప్పారు. ఈ ప్రభుత్వంలో వారి ప్రయత్నాలకు అడ్డుకట్ట వేశానన్న కోపంతో, తనమీద అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ వ్యవహారంలో పంచాయతీ కార్యదర్శి సస్పెండ్ కావడానికి జడ్పిటిసి ఫ్యామిలీయే కారణమన్నారు. నకిలీ పొజిషన్ సర్టిఫికేట్ తెచ్చుకొని, పెదపవనిలో పీర్లచావిడి స్థలాన్ని కూడా జడ్పిటిసి పద్మ ఆక్రమించేందుకు ప్రయత్నించగా ముస్లింలు అడ్డుకున్నారని తెలిపారు. తాను ముస్లింలకు న్యాయం చేసినందుకు తనపై కక్షగట్టారన్నారు. ఆక్రమణలలో ఆరితేరిన జడ్పిటిసిని వెనకేసుకురావడం సిగ్గుపడాల్సిన విషయమని వ్యాఖ్యానించారు.

వైసీపీ నేతల అవినీతి కొండంత

గడిచిన వైసిపి ప్రభుత్వంలో మండలస్థాయి నాయకుల దోపిడీకి అంతేలేదనివిమర్శించారు. జగనన్న లేఅవుట్ల పేరుతో భూమిని రెండు మూడు రెట్లకు అమ్మి జేబులు నింపుకున్నారని అన్నారు. మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పిటిసిలు, ముఖ్య నేతలు అందరికీ అవినీతిలో భాగం ఉందన్నారు. నియోజకవర్గస్థాయి నాయకుడు ఇసుకను అక్రమంగా తరలిస్తుంటే, ఆ ఆధారాలను వైసీపీ ఎమ్మెల్సీ మీడియాలో పెట్టడం నిజం కాదా అని ప్రశ్నించారు. ట్రాక్టర్ ఇసుకను 5 వేలకు అమ్ముకున్న ఘనత మీ పార్టీదేనని విమర్శించారు. మద్యం షాపులు అడ్డం పెట్టుకొని ఏ రేంజ్ లో దోచుకున్నారో తనకు తెలుసన్నారు. వీటికి ఆధారాలన్నీ తమ దగ్గర ఉన్నాయని ఎమ్మెల్యే ప్రకటించారు. వైసిపి పార్టీయే అవినీతి నుంచి పుట్టుకొచ్చిందన్నారు. 2029 లో ఆ పార్టీ గెలిచి పరిస్థితి లేదన్నారు.

బ్లీచింగ్ అమ్ముకున్న బుర్రా

ఇక బుర్రా మధుసూదన్ అవినీతి గురించి ఎంత చెప్పినా తరగదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఎద్దేవా చేశారు. కనిగిరి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు




కక్కుర్తి తో బ్లీచింగ్ పౌడర్ కూడా అమ్ముకున్నారని, దాని కారణంగా ఒక అధికారి చనిపోయాడని ఎమ్మెల్యే ఆరోపించారు. కనిగిరిలో జడ్పిటిసిలకు డబ్బులు ఎగ్గొడితే, వారంతా మీడియా ముందుకు వచ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు. హైదరాబాద్ మణికొండలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో మధుసూదన్ ఏయే ఘనకార్యాలు చేశాడో తనకు తెలుసన్నారు. నిజానిజాలు తెలుసుకోకుండా కళ్ళున్న కబోదిలా మాట్లాడడం మానుకోవాలని హెచ్చరించారు. బుర్రా వ్యక్తిగత విషయాల జోలికి వెళ్లేందుకు తనకు సంస్కారం అడ్డువస్తోందన్నారు. తన మౌనాన్ని చేతగానితనంగా తీసుకోవద్దన్నారు. తన ఇల్లు, ఆఫీసు ముట్టడిస్తానని బుర్రా ప్రగల్భాలు పలుకుతున్నాడని, ఒకసారి వచ్చి చూస్తే ఏం జరుగుతుందో తెలుస్తుందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వార్నింగ్ ఇచ్చారు. తమ పాలనలో ఇన్చార్జిలు అన్న పదమే లేదని స్పష్టం చేశారు. మధుసూదన్ ఇంకోసారి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

కల్తీ నెయ్యి పాపం వైసీపీదే

కోట్లమంది పవిత్రంగా భావించే తిరుపతి లడ్డులో, కల్తీ నెయ్యి వాడి, వైసిపి పాపం మూట కట్టుకుందని విమర్శించారు. రసాయనాలతో నెయ్యి తయారుచేసి భక్తుల మనోభావాలతో ఆటలాడుకున్నారని అన్నారు. గడిచిన ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అధోగతిపాలు చేశారు కాబట్టే, ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని అన్నారు. గతంలో నియోజకవర్గంలో భారీ వర్షాలతో పంటలన్నీ నష్టపోతే, జిల్లా మంత్రిగా ఉండి కూడా కనీసం రైతులను పరామర్శించలేదని కాకాణి గోవర్ధన్ రెడ్డి పై ధ్వజమెత్తారు. అలాంటి వ్యక్తి కందుకూరుకు వచ్చి తనని విమర్శిస్తుంటే నవ్వొస్తుందన్నారు. కందుకూరు నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా అభివృద్ధి కనిపిస్తుందని, వైసీపీ నేతలకు కళ్ళు పనిచేస్తుంటే, అవన్నీ ప్రత్యక్షంగా చూడొచ్చని అన్నారు. రాబోయే మూడేళ్లలో ప్రజలకు మేలు చేసి, వారి ఆశీర్వాద బలంతో 2029 ఎన్నికల్లో మరోసారి గెలిచి చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు చిలకపాటి మధుబాబు చదలవాడ కొండయ్య, రాయపాటి శ్రీనివాసరావు, బెజవాడ ప్రసాద్ పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** మాల్యాద్రి కాలనీలో నివాసం ఉంటున్న కందుకూరి నరసింహాచార్యులు అనారోగ్యంతో, ఆర్థిక లేమితో ఇక్కట్లు పడుతున్న నేపథ్యంలో బ్రాహ్మణ సంఘం వారు బ్రాహ్మణ బంధువుల సహకారంతో ?.32,500 రూపాయలను ఈరోజు కందుకూరు నరసింహ చార్యులకుఅందజేశారు. ఈ సందర్భంగా స్కంద పురి బ్రాహ్మణ సేవా సంఘం బాధ్యులు రావులకొల్లు వెంకటేశ్వర్లు, విశ్రాంత, పిఆర్.డి ఈ ఈ మంచి రాజు మురళీమోహన్, శ్రీనివాస దీక్షితులు, ఎం గౌరీ తదితరులు మాట్లాడుతూ ,వధాన్యతతో నరసింహాచార్యులకు రూ 32,500 లను శక్తి మేరకు అందించిన బ్రాహ్మణ సోదర, సోదరీమణులందరికీ ధన్యవాదాలను తెలియజేశారు

# సెంట్రల్ లైటింగ్ ను పరిశీలించిన ఎం ఎల్ ఏ కావ్య కృష్ణారెడ్డి



**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైం కౌంటర్** ప్రతినిధి,మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్, పట్టణం లోని భాష్యం స్కూల్ దగ్గర నుండి మద్దూరుపాడు బైపాస్ వరకు నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను అధికారులు, పార్టీ నాయకులతో కలిసి కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం రాత్రి పరిశించారు.

# గంజాయిని నిర్మూలనకు కృషి చేద్దాం! షేక్ అన్వర్ బాషా



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**, గంజాయి తాగడం వలన కలిగే నష్టాలను సిఐ షేక్ అన్వర్ భాష వివరించారు. పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణములో జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజు ఆదేశాల మేరకు డిఎస్పీ బాలసుబ్రమణ్యం పర్యవేక్షణలో గంజాయి తీసుకోవడం వల్ల కలుగు నష్టాలను ప్రజలకు తెలియజేయడానికి 'గంజాయి వద్దు బ్రో ' అనే కార్యక్రమము ఏర్పాటు చేసి యువతకు అవగాహన కల్పించారు. వారితో ప్రతిజ్ఞ చేయించారు. గంజాయి త్రాగే వారిని గుర్తించిన, గంజాయి అమ్మే వారి సమాచారం ఉన్న, ఇతర ప్రాంతాలనుండి గంజాయి తీసుకొని వచ్చే వారి వివరాలు తెలిసిన డయల్ 112 , పట్టణ ఎస్ఐ9121102203, రూరల్ ఎస్ఐ 9121102204, ఉలవపాడు ఎస్ఐ 9121102205, సిఐ: 9121102202 కు తెలియజేయాలని చెప్పారు. సమాచారాన్ని ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంటాయని చెప్పారు. మంచి సమాచారం అయినట్లు అయితే వారికి పారితోషికం అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి డిపో మేనేజర్రాపూరిశ్రీనివాసరావు ,పట్టణ ఎస్ ఐశివనాగరాజు,సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి క్షేత్రానికి ఫస్ట్ ర్యాంక్



**క్రైం కౌంటర్ న్యూస్ :** ద్వారకాతిరుమల, జనవరి29 రాష్ట్రంలోని ఆలయాలకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించడంపై ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా చేపట్టిన తాజా ప్రజాభిప్రాయ సర్వేలో ద్వారకా తిరుమల శ్రీవారి ఆలయం ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ముఖ్యంగా ఆలయ పరిశుభ్రతపై వచ్చిన మంచి ర్యాంక్ కారణంగా మొదటి స్థానానికి ఎగబాకింది. దైవదర్శనం కోసం వచ్చిన భక్తులకు దేవతామూర్తుల దర్శనంతో పాటు, మౌలిక సదుపాయాలు కల్పించడం తప్పనిసరి. దీనిలో భాగంగా ఆలయంలో తాగునీరు, మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన రుచితో ప్రసాదం వంటివి అందించడం అక్కడి అధికారుల కనీస బాధ్యత, అటు ప్రభుత్వంతోపాటు ఇటు ఆలయ ఉన్నతాధికారులు సైతం దృష్టి సారించారు. ఈ క్రమంలో భక్తులకు ఫోన్లు చేసి ఆలయాల్లో అందే సేవలపై అభిప్రాయాలు సేకరించారు. రాష్ట్ర దేవాలయాల్లో భక్తులకు అందే సేవలపై గత ఏడాది జూన్ 24 నుంచి మూడు విడతలుగా ఈ ఏడాది జనవరి 26 వరకు తీసుకున్న పలువురి అభిప్రాయాల్లో సగటున భక్తులకు ఇచ్చే సేవలపై 69 నుంచి 75.6 శాతం సంతృప్తిని ప్రజలు వ్యక్తం చేశారు.

మొదటి స్థానం కైవసం ఇలా.. రాష్ట్రంలోని ఏడు ప్రధాన దేవాలయాల్లో ఒకటైన ద్వారకాతిరుమల శ్రీవారి క్షేత్రానికి వచ్చిన భక్తులకు మెరుగైన సేవలందించడంలో 75.6 శాతంతో మొదటి స్థానం దక్కింది. స్వామివారి దర్శనం సంతృప్తి కరంగా ఉందా ? అనే ప్ర?శ్నకు ఏడు ప్రధాన ఆలయాలైన శ్రీకాళహస్తి, అన్నవరం, ద్వారకాతిరుమల, విజయవాడ, కాణిపాకం, సింహాచలం, శ్రీశైలం దేవస్థానాలు 69 శాతం దాటలేదు. ఈ ప్రశ్నకు మూడో స్థానంలో ఉన్న ద్వారకాతిరుమలకు 67.7 శాతం రాగా శ్రీకాళహస్తి ఒక శాతం ఎక్కువతో 68.7 శాతంతో ప్రథమంలో ఉంది.

ద్వారకాతిరుమల దేవస్థానంలో తాగునీరు సదుపాయంపై 73.5 శాతతోనూ, ప్రసాదం తాజాగా అనే అంశంపై 83.4 శాతంతో ద్వితీయ స్థానంలో ఉంది. పారిశుధ్యం అంశంపై 71.2 శాతంతో మొదటి స్థానం రాగా అన్ని సేవల్లో సరాసరిగా 75.6 శాతంతో మొదటి స్థానం కైవసం చేసుకుంది. స్వల్ప తేడాలో శ్రీకాళహస్తి 75.6 శాతంతో ద్వితీయస్థానంలో నిలువగా, 74.1 శాతంతో మూడో స్థానంలో అన్నవరం, 73.1 శాతంతో నాలుగో స్థానంలో కాణిపాకం, 72.5 శాతంతో సింహాచలం ఐదో స్థానం, 72.5 శాతంతో విజయవాడ ఆరోస్థానం, చివరి స్థానంలో 66 శాతం సంతృప్తితో శ్రీశైలం ఆలయం నిలిచింది.

సర్వే తీరు.. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలకు వచ్చే భక్తులకు గత ఏడాదిన్నర కాలంగా అందే సేవలపై ప్రభుత్వం ఆరా తీసింది. రాష్ట్రంలోని జాయింట్ కమిషర్ హోదా కలిగిన ఏడు ప్రధాన ఆలయాలను ఒక విభాగంలోను, డిప్యూటీ కమిషనర్ హోదా కలిగిన 14 ముఖ్య ఆలయాలను మరో విభాగంలోను చేర్చారు. భక్తులకు ఫోన్లు చేసి వారు దర్శించిన ఆలయాల్లో సౌకర్య, అసౌకర్యాలను అడిగి తెలుసుకుని అభిప్రాయసేకరణ చేసి శాతాల రూపంలో కేటాయించారు.

# స్కందపురి పెయింట్ వర్కర్స్ సంఘకార్యాలయం ప్రారంభం

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**పట్టణంలోని కోటారెడ్డి వైద్యశాల సమీపంలో ఏఐటియుసి అనుబంధం స్కందపురి పెయింట్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యాలయాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ శివకుమార్ రెడ్డి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు లు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెయింట్ వర్కర్స్ సమైక్యతతో భవన నిర్మాణానికి పూనుకోవడం సంతోషదాయకమన్నారు. ఏ వృత్తి అయిన వృత్తినిపుణుల మధ్య సహకారం, సమన్వయం ఉన్నప్పుడే రాణిస్తుందని ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే వీర రెడ్డి మాట్లాడుతూ అనేక కార్మిక సంఘాలకు ఏఐటీయూసీ అనుబంధంగా ఉందని వారి హక్కుల కోసం ఏఐటియుసి నిరంతరం శ్రమిస్తుందని ఆయన అన్నారు. పెయింట్ వర్కర్స్ ఎంతో సమైక్యంగా ఒక్క మాట మీద నిలబడి యూనియన్ ఏర్పాటు చేసి కార్యాలయాన్ని నిర్మించటం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఇదేవిధంగా ఐక్యమత్యంతో అందరూ కలిసి యూనియన్ ని బలోపేతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రతి పెయింట్ వర్కర్ కార్మికునికి ఎటువంటి సమస్య వచ్చినా ముందుండి సమస్యకే పోరాడి పరిష్కరించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. ముందుగా ఏఐటియుసి జెండాను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. వీరారెడ్డి ఆవిష్కరించారు ఈకార్యక్రమంలో ఏఐటియుసి కందుకూరు నియోజకవర్గ



అధ్యక్షులు కే మురళి, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై ఆనంద్ మోహన్, సిపిఐ నాయకులు కే.రాము, ఉప్పుటూరి మాధవరావు, స్కందపురి పెయింట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జమ్మలమడుగు.రవి, ప్రధాన కార్యదర్శి కంకణాల చిన్న బ్రహ్మయ్య, ఉపాధ్యక్షులు బిట్రా శ్రీనివాసులు, సహాయ కార్యదర్శిలు దగ్గుమాటి నాగరాజు, బడుగు రోజాబాబు, వైజాగ్ నరసింహం, గెరా నరేష్, మద్దాల.రాముడు, జంగా మాల్యాద్రి, మెండా లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

# పలుకూరు గ్రామసభలో సబ్ కలెక్టర్ హిమవంశీతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**జగన్ ప్రభుత్వ చేతగాని తనంవల్ల రీసర్వే మొత్తం తప్పుల తడకగా మారిందని, ఈ ప్రభుత్వంలో వాటన్నిటికి ఖచ్చితమైన పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.మండలంలోని పలుకూరులో గురువారం గ్రామసభ నలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు , సబ్ కలెక్టర్ దామెర హిమవంశీతో కలిసి హాజరయ్యారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.గ్రామసభలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏ గ్రామంలోకి వెళ్లినా, గత ప్రభుత్వ రీ సర్వే గురించి ఫిర్యాదులు అధిక సంఖ్యలో వస్తున్నాయని చెప్పారు. అప్పటి పాలకులకు అవగాహన లేకపోవడం వల్ల తప్పులు జరిగాయన్నారు. విస్తీర్ణంలో తేడాలు, ఆన్లైన్ తప్పులు ఇంకా అనేక సమస్యలను రైతులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టారని ఆయన వెల్లడించారు. ముందుగా భూసమస్యలు ఉన్న గ్రామాలలో సభలు పెట్టి, ప్రజల నుంచి అర్జీలను తీసుకుంటున్నామని తెలిపారు. అధికారులు సీరియస్ గా తీసుకొని, బాధ్యతతో వాటిని పరిష్కరించాలన్నారు. చిన్నచిన్న సమస్యలను రైతులు గ్రామస్థాయిలోనే పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలను పరిష్కరించే విధానంపై ఇప్పటికే కిందిస్థాయి సిబ్బందికి శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. త్వరలో అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి, అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని సబ్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఇంచార్జి హుస్సేన్, క మండల ఎంపీడీవో రత్నజ్యోతి పార్టీ నాయకులు నార్నె రోశయ్య, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బోద్దులూరి కొండలరావు, ఈదర సుధాకర్, కాట్రగడ్డ మాలకొండయ్య, స్వర్ణ శీను బెల్లం వెంకటేశ్వర్లు, తన్నీరు బాబురావు, యడ్లపల్లి చంద్రయ్య , తదితర నాయకులు పాల్గొన్నారు.

# పిట్టలవారిగూడెం ఎత్తిపోతల పథకంపై నీలినీడలు

## గతంలో టీడీపీ సర్కార్ హయాంలో మంజూరు
## ఆపై అట్టకెక్కించిన వైసీపీ ప్రభుత్వం
## ప్రస్తుతం కూటమి సర్కార్ రద్దు..?
## ఆయకట్టు రైతుల్లో ఆవేదన

**క్రైం కౌంటర్ న్యూస్ :** చాట్రాయి, జనవరి 29: కరువు పీడిత గ్రామాల్లో 50 వేల ఎకరాలను గోదావరి జలాలలో సస్య శ్యామలం చేయడమే కాక 70 గ్రామాలకు తాగునీటి ఇబ్బం దులు తీర్చడానికి ఉద్దేశించిన పిట్టలవారిగూడెం ఎత్తిపోతల ప?థకానికి మోక్షం ఉందా? లేదా? అని ఆయకట్టు రైతులు ఆశ--నిరాశల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాలలో పరిధిలో నూజివీడు, తిరువూరు, మైలవరం అసెంబ్లీ నియోజకవర్గాలలో ఐదు మండలాలకు సాగు, తాగునీరు అందించడానికి నవ్యాంధ్రలో తొలి టీడీపీ ప్రభు త్వం అప్పటి జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు చొరవతో ఈ పథకాన్ని రూపొందించింది. చింతలపూడి ఎత్తిపోతల పథకం పరిధిలోకి రాని గ్రామాలకు కోసం ఈ పథకాన్ని రూపొందించారు. కూటమి ప్రభుత్వం కొన్ని నెలల క్రితం పిట్టలవారిగూడెం ఎత్తిపోతలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవడంతో, ఆయకట్టు రైతులు కూటమి నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు నవ్యాంధ్ర సీఎంగా ఉండగా ఇచ్చిన హామీ మేరకు రూపుదిద్దుకున్న ఈ ప్రాజెక్టు రద్దు నిర్ణయం సీఎం చంద్రబాబుకు తెలిసి జరిగిందా? తెలియక జరిగిందా? అని రైతులు చర్చించుకుంటున్నారు. 2017 సెప్టెంబరులో అప్పటి సీఎం చంద్రబాబు చింతలపూడి ఎత్తిపోతల పథకం ఫేజ్--2 శంకుస్థాపనకు ప్రస్తుత ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట సమీపంలోని మద్దులపర్వ గ్రామానికి వచ్చారు.స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు నాయకులు సీఎంను కలిసి చింతలపూడి ఎత్తిపోతల పథకం ఫేజ్--2 కాలువపై లిఫ్టులు ఏర్పాటు చేసి కరువు పీడిత గ్రామాలకు సాగు తాగునీరు అందించాలని వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన చంద్రబాబు లిఫ్టుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించి, తక్షణమే సమగ్ర సర్వే జరపాలని అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు సర్వే చేసి చింతలపూడి ఎత్తిపోతల ఫేజ్--2 ప్రధాన కాల్వపై చాట్రాయి మండలం పిట్టలవారిగూడెం, కోటపాడు, సూరంపాలెం గ్రామా ల వద్ద ప్రధాన లిఫ్టులు, విస్సన్నపేట వద్ద స్టేజి--1 కాల్వపై ఆరుగొలనుపేట, చిత్తపూరు గ్రామాల వద్ద సబ్ లిఫ్టులు ఏర్పాటుకు డీపీఆర్ తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. 2019 ఫిబ్రవరి 6న ఈ పథకానికి సంబంధించి జీవో నెంబ రు 15 ద్వారా రూ.698.9 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం పరిపాలనా ఆమోదం ఇచ్చింది. మేఘా ఇంజనీరింగ్ కంపెనీకి పనులు అప్పగించారు.



పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం ప్రాజెక్టుకు కావాల్సిన కాంటూరు, భూసేకరణ ప్లాన్లు తయారు చేస్తుండగా 2019 ఎన్నికల కోడ్ రావడంతో పనులకు బ్రేక్ పడింది. దీంతో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఎన్నికల్లో టీడీపీ అధికారం కోల్పోవడంతో ప?థకానికి దుర్దశ వచ్చింది. తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం చింతలపూడితో పాటు ఈ పథకాన్నీ పట్టించుకోలేదు. 2022లో అప్పటి ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, నూజివీడు, తిరువూరు, మైలవరం ఎమ్మెల్యేలు మేకా ప్రతాప అప్పారావు, రక్షణనిధి, వసంత కృష్ణప్రసాద్ పిట్టలవారిగూడెం ఎత్తిపోతల ప?థకానికి నిధులు మంజూరు చెయ్యాలని అప్పటి సీఎం జగన్కు వినతిపత్రం అందజేశారు. అయినా మోక్షం కలగలేదు. అప్పటి ప్రజాప్రతినిధుల ఒత్తిడి మేరకు జగన్ ప్రభుత్వం ఎప్పుడైనా నిధులు మంజూరుకు అవకాశంగా ఈ ప?థకాన్ని డీ కేటగిరిలో ఉంచింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప?థకానికి నిధులు మంజూరు అవుతాయని ఆయకట్టు రైతులు ఎదురు చూస్తుండగా పథకాన్ని రద్దు చేయడంతో ఖంగుతిన్నారు. చింతలపూడి ఎత్తిపోతల ప?థకం పనులు ప్రారంభించాలంటే సుప్రీంకోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నుంచి క్లియరెన్స్ రావాల్సి ఉన్నందున, దానికి అనుబంధంగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసి ఉంటారని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అయితే పథకం రద్దును సంబంధిత అధికారులు ధ్రువీకరించడం లేదు. నూజివీడు ఎమ్మెల్యే, గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు, విజయవాడ ఎంపీలు మహేశ్ కుమార్ యాదవ్, కేశినేని శివనాథ్, తిరువూరు, మైలవరం ఎమ్మెల్యేలు కొలికపూడి శ్రీనివాసరావు, వసంత కృష్ణప్రసాద్ చొరవ తీసుకొని ఈ ప?థకానికి ఊపిరి పోయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

రద్దు కాదు.. పక్కన పెట్టారు పథకాన్ని రద్దు చేయలేదు.. పక్కన పెట్టారు. కొత్త శాంక్షన్స్లో ఈ పథకం రాలేదు. మెయిన్ ప్రాజెక్టు చింతలపూడి ఎత్తిపోతల పథకానికి క్లియరెన్స్ రావాల్సి ఉన్నందున దీనిని ఆపి ఉంటారని భావిస్తున్నాం. ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుంటే మళ్ళీ పథకాన్ని లైవ్లోకి తీసుకురావచ్చు.

# సినిమా



## విమానం నడిపే ఏకైక హీరోయిన్..

సినీ పరిశ్రమలో, నటనకు మించి బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన తారలు చాలా మంది ఉన్నారు. వివిధ రంగాల్లో అద్భుతమైన ప్రతిభ కలిగినవారు.. తమకు ఇష్టమైన రంగాలను వదిలి సినిమాల్లో సెటిల్ అయ్యారు. అయితే సినిమాల్లో తమకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న తర్వాత ఇప్పుడు తమకు ఇష్టమైన రంగాల్లోకి అడుగుపెడుతున్నారు. హీరో అజిత్ ప్రస్తుతం రేసింగ్ లో పాల్గొంటున్నాడు. అలాగే అజిత్ కు పైలెట్ లైసెన్స్ ఉందన్న సంగతి తెలిసిందే. ఆయన డ్రోన్, హెలికాప్టర్ ప్రాజెక్టులకు కన్సల్టెంట్‌గా పనిచేశారు. అలాగే ఓ హీరోయిన్ సైతం పైలెట్ లైసెన్స్ కలిగి ఉంది. ఈ హీరోయిన్ కూడా విమానం నడపడానికి పైలట్ లైసెన్స్ కలిగి ఉంది. ఆ నటి ఎవరో తెలుసా? తమిళం, తెలుగు, మలయాళం, హిందీ సహా భారతీయ చిత్ర పరిశ్రమలోని అనేక మంది ప్రముఖ నటులతో ఎన్నో చిత్రాలను అందించిన ఈ నటి, సూపర్ స్టార్ రజనీకాంత్, విశ్వనటుడు కమల్ హాసన్, చిరంజీవిలతో అనేక చిత్రాలలో నటించింది. ఆమె బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్‌తో మూడు చిత్రాలలో నటించింది.

ఈ నటి మరెవరో కాదు సీనియర్ హీరోయిన్ మాధవి..ఆమె 1976లో 14 సంవత్సరాల వయసులో తూర్పు పడమర సినిమాతో నటిగా తెరంగేట్రం చేసింది. 1979లో 'పుదియ తోరణగల్' చిత్రంతో తమిళంలోకి ఎంట్రీ ఇచ్చింది. అప్పట్లో చిరంజీవితో అత్యధిక చిత్రాల్లో నటించింది. 1981లో, ఆమె ఒకే సంవత్సరంలో 9 తమిళ చిత్రాలలో నటించి, ఆ సమయంలో అత్యధిక పారితోషికం తీసుకునే నటిగా నిలిచింది. 1996లో, ఆమె రాల్ఫ్ శర్మ అనే వ్యాపారవేత్తను వివాహం చేసుకుని, అమెరికాలోని న్యూజెర్సీలో స్థిరపడింది. ఆ తర్వాత విమానాలు నడపడం నేర్చుకోవడం ప్రారంభించింది. కఠినమైన శిక్షణ తర్వాత, ఆమె యునైటెడ్ స్టేట్స్‌లో పైలట్ లైసెన్స్ పొందింది. ప్రస్తుతం, ఆమె స్వయంగా చిన్న సింగిల్ ఇంజిన్ విమానాలను నడపడంలో ప్రావీణ్యం సంపాదించింది.





## ఒకే ఒక్క గ్లాస్.. మీ జీవితాన్నే మార్చేస్తది..

బార్లీలో ఔషధ గుణాలతోపాటు.. ఎన్నో పోషకాలు దాగున్నాయి.. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.. అందుకే.. బార్లీ నీటిని తాగాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి బార్లీ నీళ్లు శరీరానికి శక్తినిచ్చి, వేడిని తగ్గించే ఒక అద్భుతమైన ఆరోగ్యకరమైన పానీయం. దీనిని బార్లీ గింజల నుండి తయారు చేస్తారు. దీనిని బార్లీ రైస్ లేదా బార్లీ జావా అని కూడా పిలుస్తారు. బరువు తగ్గాలనుకునే వారికి, ముఖ్యంగా ఎండాకాలంలో శరీరం డీహైడ్రేట్ అవ్వకుండా కాపాడుకోవడానికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎండలో బయటికి వెళ్లి వచ్చిన తర్వాత ఈ పానీయం తాగడం చాలా మంచిది.

బార్లీలో ఎన్నో పోషకాలు.. మరెన్నో ప్రయోజనాలు..

బార్లీ నీటి (ధ్ముతీశ్రీవఎ ఔఖవతీ) లో యాంటీఆక్సిడెంట్లతోపాటు.. ఫైబర్, విటమిన్లు (విటమిన్ దీ6), ఖనిజాలు (మాంగనీస్, ఫాస్పరస్, పొటాషియం, ఐరన్) ఉంటాయి.. ఇందులో కేలరీలు, కొలెస్ట్రాల్ చాలా తక్కువగా ఉంటాయి. బార్లీ నీరు శరీర ఉష్ణోగ్రతను తగ్గించి, రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇంకా.. బరువు తగ్గడం, రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుతుంది.. ఇంకా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది.

బార్లీ నీటిని ఇలా తయారు చేసుకోండి..

బార్లీ నీళ్లు తయారుచేయడానికి, ముందుగా 2 టేబుల్ స్పూన్ల బార్లీ గింజలను శుభ్రమైన నీటితో కడగాలి. తరువాత, ఒక గిన్నెలో 1 లీటరు నీటిని తీసుకొని, శుభ్రం చేసిన బార్లీ గింజలను అందులో వేయాలి. లేదంటే.. బార్లీ పొడిని కూడా ఉపయోగించవచ్చు.. స్టవ్ ఆన్ చేసి, మీడియం ఫ్లేమ్‌లో బార్లీ గింజలు బాగా మెత్తగా ఉడికే వరకు మరిగించాలి. గింజలు ఉడికి, లావుగా మారడం, నీటి రంగు మారడం, మంచి వాసన రావడం పర్ఫెక్ట్ తయారీకి సూచనలు.. ఈ ప్రక్రియలో బార్లీలో ఉన్న పోషకాలన్నీ నీటిలోకి చేరతాయి. ఆ తర్వాత తగినంత ఉప్పు లేదా నిమ్మరసం కలుపుకుని లేదా అలానే బార్లీ నీటిని తాగవచ్చు.. రోజుకు 1-2 గ్లాసుల బార్లీ నీరు తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది.

పరగడుపున బార్లీ నీళ్లు తాగితే..

పరగడుపున బార్లీ నీళ్లు తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇందులో విటమిన్లు, మినరల్స్, ఫైబర్ కంటెంట్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన ఫైబర్‌ను అందిస్తాయి. బరువు తగ్గాలనుకునే వారికి ఇది ది బెస్ట్ రెసిపీగా చెప్పబడుతుంది. వాంతులు అవుతున్నప్పుడు, శరీరం డీహైడ్రేట్‌గా ఉన్నప్పుడు బార్లీ నీళ్లు తాగడం వలన తక్షణ ఉపశమనం లభిస్తుంది. కోల్పోయిన శక్తిని తిరిగి పొందవచ్చు. ఈ పానీయం తాగినప్పుడు చాలా ఉపశమనంగా, సురక్షితంగా ఉంటుంది.



## ఆముదం తీసుకుంటే మలబద్ధకం, గ్యాస్ నయమవుతాయా?

ఆముదం నూనెను చాలా కాలంగా ఇంటి వైద్యంలో భాగంగా ఉపయోగిస్తున్న సంగతి తెలిసిందే. ఇది చర్మం, జుట్టు, జీర్ణ సమస్యలకు ప్రయోజనకరంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు సైతం అంటున్నారు. ఆముదంలోని పోషకాలు శరీరాన్ని వివిధ మార్గాల్లో ప్రభావితం చేస్తాయి. అందుకే చాలా మంది దీనిని తమ జీవనశైలిలో భాగంగా క్రమం తప్పకుండా ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా పేగులకు సంబంధించిన సమస్యలను వదిలించుకోవడానికి ఆముదం భలేగా ఉపయోగపడుతుంది. శరీరం నుంచి వ్యర్థాలను తొలగించడంలో పేగులు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. పేగులు సరిగ్గా పనిచేయకపోతే మలబద్ధకం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు తలెత్తుతాయి. అలాంటి సందర్భాలలో చాలా మంది ఆముదం నూనెను ఉపయోగిస్తారు. కానీ ఈ నూనె ప్రభావం అందరికీ ఒకేలా ఉండదు. నూనెను అధికంగా లేదా సరైన విధంగా ఉపయోగించకపోతే సమస్య తగ్గకపోవడానికి బదులుగా మరింత తీవ్రతరం అవుతుంది. అందువల్ల ఆముదం, పేగుల ఆరోగ్యానికి ఏ విధంగా వినియోగించాలి? ఆముదం నిజంగా పేగులను శుభ్రపరుస్తుందా? ఎంత మోతాదులో దీనిని తీసుకోవాలి? వంటి విషయాలు ఇక్కడ తెలుసుకుందాం..

ఆముదం నిజంగా పేగులను శుభ్రపరుస్తుందా?

ఆముదం నూనెలో ప్రధానంగా రిసినోలిక్ ఆమ్లం ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తుంది. అంతేకాదు, ఇది పేగు కండరాలను సక్రియం చేయడానికి కూడా సహాయపడుతుంది. ఆముదం నూనెను తీసుకున్న తర్వాత ప్రేగుల కదలికలు పెరుగుతాయి. ఇది కడుపును శుభ్రపరచడాన్ని సులభతరం చేస్తుంది. అంతేకాకుండా ఇందులో ఉన్న కొవ్వు ఆమ్లాలు జీర్ణ రసాలను సక్రియం చేస్తాయి. అందుకే కొంతమంది దీనిని మలబద్ధకం సమస్యలకు ఉపయోగిస్తారు. కానీ మోతాదు, సరైన పద్ధతిపై శ్రద్ధ చూపడం కూడా చాలా ముఖ్యం. నిపుణుల సలహా లేకుండా దీన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపు తిమ్మిరి, బలహీనత కూడా వస్తుంది.

ఆముదం ఏ సమస్యలకు ఉపయోగపడుతుంది? ఈ నూనెను మలబద్ధకం కోసం ఉపయోగిస్తారు. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కడుపు భారాన్ని తగ్గిస్తుంది. కొంతమంది దీనిని గ్యాస్, ఉబ్బరం నుంచి ఉపశమనం పొందటానికి కూడా ఉపయోగిస్తారు. బాహ్యంగా ఇది కీళ్ల నొప్పులు,పొడి చర్మానికి ఉపయోగిస్తారు. జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి, పోషణకు ఆముదం నూనె మంచిది.

## బట్టబయలైన పాక్ దొంగ వేశాలు..

భారతదేశంతోపాటు శ్రీలంకలో జరిగే ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026 నుంచి బంగ్లాదేశ్ జట్టును మినహాయించిన తర్వాత , పాకిస్తాన్ జట్టు కూడా బంగ్లాదేశ్‌కు మద్దతునిస్తూ టోర్నమెంట్‌ను బహిష్కరించాలని పిలుపునిచ్చింది. అయితే, అన్ని ఊహాగానాల మధ్య, పాకిస్తాన్ 2026 టీ20 ప్రపంచ కప్ కోసం తన జట్టును ప్రకటించడమే కాకుండా, టోర్నమెంట్‌లో పాల్గొనడానికి విమాన టిక్కెట్లను కూడా బుక్ చేసుకుంది. దీంతో ఇన్నాళ్లు పాక్ ఆడిన దొంగాట బట్టబయలైంది.

బంగ్లాదేశ్ నిష్క్రమణతో పాకిస్తాన్ బెదిరింపులు..

ఐసీసీ పదే పదే ప్రయత్నించినప్పటికీ భారతదేశంలో జరిగే 2026 టీ20 ప్రపంచ కప్ నుంచి బంగ్లాదేశ్ టోర్నమెంట్ నుంచి తప్పుకోవాలని నిర్ణయం తీసుకుంది. ఆ తర్వాత పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ ఒక మీడియా ఇంటర్వ్యూలో, పాకిస్తాన్ బహిష్కరించే అవకాశం ఉందని సూచించాడు. ఈ తరువాత, పాకిస్తాన్ క్రికెట్ జట్టు భారతదేశంతో జరిగే ప్రపంచ కప్ మ్యాచ్‌ను బహిష్కరించవచ్చని నివేదికలు వెలువడ్డాయి.

పాకిస్తాన్ ఏం చేసిందంటే..?

పాకిస్తాన్ బహిష్కరణ గురించి సోషల్ మీడియాలో విస్తృతమైన ఊహాగానాలు చెలరేగాయి. ఇంతలో, ఫిబ్రవరి 7న ప్రారంభమయ్యే 2026 టీ20 ప్రపంచ కప్ కోసం పాకిస్తాన్ తన విమాన టిక్కెట్లను బుక్ చేసుకున్నట్లు ఇప్పుడు బయటపడింది. పాకిస్తాన్ క్రికెట్ జట్టు శ్రీలంకలోని కొలంబోకు ప్రయాణించడానికి జట్టు సభ్యులకు టిక్కెట్లు బుక్ చేసుకుంది. టెలికాం ఆసియా స్పోర్ట్ ప్రకారం, జట్టు లాహోర్ నుంచి ఆస్ట్రేలియాతో ఎయిర్ శ్రీలంక విమానంలో బయలుదేరుతుంది.

పాకిస్తాన్ మ్యాచ్‌లు ఎక్కడ ఆడుతుందంటే..?

ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభమయ్యే ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026 హైబ్రిడ్ మోడల్‌ను ఉపయోగించి జరుగుతుంది. పాకిస్తాన్ తన అన్ని మ్యాచ్‌లను శ్రీలంకలో ఆడనుంది. సెమీ-ఫైనల్స్‌కు చేరుకుంటే, కీలకమైన మ్యాచ్ కూడా శ్రీలంకలోనే జరుగుతుంది.



## 'ఫ్యూచర్ హార్దిక్ పాండ్య'.

2025-26 సీజన్ రంజీ ట్రోఫీ లీగ్ దశ మ్యాచ్‌లో మధ్యప్రదేశ్ జట్టు మహారాష్ట్రతో తలపడింది. మహారాష్ట్ర తరపున ఆడుతున్న "ఫ్యూచర్ హార్దిక్ పాండ్యా"గా పేరుగాంచిన రాజ్‌వర్ధన్ హంగర్‌గేకర్ తన డేంజరస్ బౌలింగ్‌తో విధ్వంసం సృష్టించాడు. ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ నేతృత్వంలోని మధ్యప్రదేశ్ జట్టు బ్యాట్స్‌మెన్‌ను హంగర్‌గేకర్ భయపెట్టాడు. అతను ఐదు వికెట్లు పడగొట్టాడు. దీని కారణంగా మధ్యప్రదేశ్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 187 పరుగులకే ఆలౌట్ అయింది. దీనికి ప్రతిస్పందనగా, మహారాష్ట్ర రెండు వికెట్లు కోల్పోయి 52 పరుగులు చేసింది. ప్రస్తుతం, మహారాష్ట్ర జట్టు మొదటి ఇన్నింగ్స్ ఆధారంగా 135 పరుగులు వెనుకబడి ఉంది.

మధ్యప్రదేశ్ జట్టు ఎన్ని పరుగులు చేసింది..?

ఇండోర్ మైదానంలో మొదట బ్యాటింగ్ చేసిన మధ్యప్రదేశ్ జట్టుకు దారుణమైన ఆరంభం లభించింది. కొత్త ఎర్ర బంతితో తొలి ఐదు ఓవర్లలో హంగర్గేకర్ మూడు వికెట్లు పడగొట్టాడు. మధ్యప్రదేశ్, ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ (2 పరుగులు)ను కూడా పెవిలియన్ చేర్చాడు. మధ్యప్రదేశ్ తరపున శుభమ్ దూబే 29 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిగతా బ్యాట్స్‌మెన్ ఎవరూ క్రీజులో నిలవలేకపోయారు. జట్టు 61 ఓవర్లలో 187 పరుగులకు ఆలౌట్ అయింది.

మొదటి రోజు మహారాష్ట్ర ఎన్ని పరుగులు చేసింది..?

మహారాష్ట్ర తరఫున బౌలింగ్ చేసిన హంగర్గేకర్ అద్భుతమైన బౌలింగ్ వేసి 14 ఓవర్లలో 44 పరుగులిచ్చి ఐదు వికెట్లు పడగొట్టాడు. జలజ్ సక్సేనా, అర్షిన్ కులకర్ణి చెరో రెండు వికెట్లు పడగొట్టారు. సమాధానంగా, మొదటి రోజు ఆట ముగిసే సమయానికి మహారాష్ట్ర రెండు వికెట్లకు 52 పరుగులు చేసింది. పృథ్వీ షా 14 పరుగులకే ఔటయ్యాడు. కులకర్ణి 27 పరుగులు చేసి పెవిలియన్‌కు తిరిగి వచ్చాడు.

రాజ్‌వర్ధన్ హంగర్గేకర్ ప్రదర్శన..

రాజ్‌వర్ధన్ హంగర్‌గేకర్ గురించి చెప్పాలంటే, అతను భారతదేశం 2022 అండర్-19 ప్రపంచ కప్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతని ఫాస్ట్ బౌలింగ్‌తో పాటు, అతను బ్యాట్ ఆర్డర్‌లో ఉపయోగకరమైన సహకారాన్ని అందించగలడు. హంగర్‌గేకర్ ఇప్పటివరకు ఆరు ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌ల్లో 18 వికెట్లు పడగొట్టాడు. అదే సమయంలో బ్యాట్‌తో 34 పరుగులు చేశాడు. అతను ఐపీఎల్‌లో చెన్నై, లక్నో తరపున కూడా ఆడాడు.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com